క్లుప్తంగా

న్యాయవాదుల విధులు బహిష్కరణ

మిర్యాలగూడ టౌన్ : సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆర్.గవాయ్‌పై సీనియర్ న్యాయవాది రాకేష్ కిశోర్ కోర్టు హాల్‌లో బూటు విసిరేందుకు ప్రయత్నించడాన్ని ఖండిస్తూ మంగళవారం మిర్యాలగూడ కోర్టులో విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు నేతి సత్యనారాయణ, అలుగుబెల్లి భూపతిరెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో న్యాయవాదులు అనంతుల దుర్గాభవాని, సాయికుమార్, బంటు మోహన్, ఎండి ఇబ్రహీం, గంగాధర్, మస్తాన్, కస్తూరి నాగేందర్, మల్లేపల్లి లక్ష్మణ్, కిరణ్‌రెడ్డి, తక్కెళ్లపల్లి శ్రీనివాస్, సుండి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

ఆకు కూరలతో జీర్ణశక్తి పెరుగుతుంది


ప్రతిజ్ఞ చేయిస్తున్న సూపర్‌వైజర్ లీలాకుమారి

మిర్యాలగూడ టౌన్ : ప్రతిరోజూ ఆకు కూరలను ఆహారాన్ని తీసుకుంటే జీర్ణశక్తి పెరుగుతుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లీలాకుమారి అన్నారు. మంగళవారం పట్టణంలోని బాపూజీనగర్‌లో గల అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు గుత్తా రాణి, వి.లక్ష్మి, శిరసనగండ్ల విజయలక్ష్మి, ఆయా రోషమ్మ, తల్లులు, కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

మాల మహానాడు మండల కమిటీ ఎన్నిక


నూతన కమిటీకి నియామక పత్రాలు అందజేస్తున్న తాళ్లపల్లి రవి

అడవిదేవులపల్లి : మాల మహానాడు అడవిదేవులపల్లి మండల నూతన కార్యవర్గాన్ని సోమవారం రాత్రి మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా మండల సైదులు, గౌరవ అధ్యక్షుడిగా పురం మారయ్య, ప్రధాన కార్యదర్శిగా హరినారాయణ, సహాయ కార్యదర్శిగా చప్పిడి శ్రవణ్, ఉపాధ్యక్షులుగా మద్దెల అనిల్, తాళ్లపల్లి నగేష్, కోశాధికారిగా రాంబాబు, డివిజన్ ఉపాధ్యక్షుడిగా రెగులగడ్డ ఆంజనేయులు, నియోజకవర్గ ఉపాధ్యక్షుడిగా బైరం సైదులు, కమిటీ సభ్యులుగా రాంబాబు, శివ, అంజయ్య, లింగయ్యను ఎన్నుకున్నారు. వీరికి నియమక పత్రాలను తాళ్లపల్లి రవి అందించారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బైరం నర్సయ్య, రాష్ట్ర మీడియా ఇంచార్జి పి.ధనమ్మ, జిల్లా అధ్యక్షుడు నగేష్, అర్జున్, శ్రీను, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

కుమురం భీంకు ఘన నివాళి


కుమురం భీం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

పెద్దవూర : ఆదివాసీల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేసిన కుమురం భీం వర్ధంతిని మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా కుమురం భీం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం ధీరావత్ బాలోజీ, వసతి గృహ సంక్షేమ అధికారి కొల్లు బాలకృష్ణ, ఉపాధ్యాయులు కూన్‌రెడ్డి రాంరెడ్డి, షబ్బీర్, కృష్ణ, శ్రీనునాయక్, సురేందర్, సంధ్య, షాహీన్ బేగం, సైదులు, శాంతి, శివలీల, ఏఎన్‌ఎం జ్యోతి, హాస్టల్ సిబ్బంది నాగేందర్, రాము, లింగయ్య, సాంబయ్య, సోని, వనజమ్మ, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

నాయీ బ్రాహ్మణ సేవా సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

నేరేడుచర్ల : నాయీ బ్రాహ్మణ సేవా సంఘం నేరేడుచర్ల పట్టణ నూతన కార్యవర్గాన్ని మంగళవారం పట్టణంలో జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా కాపర్తి శ్రీను, ప్రధాన కార్యదర్శిగా జంపాల శ్రవణ్‌కుమార్, కోశాధికారిగా దేవులపల్లి కార్తీక్, ఉపాధ్యక్షులుగా కేతువరపు రాంప్రసాద్, తిరుమలగిరి నాగయ్య, సహాయ కార్యదర్శులుగా సమ్మెట వెంకన్న, మోగరాల ఉదయ్, మోడిసినమెట్ల రాజు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు మొగరాల వాసు, జంపాల వెంకన్న, సతీష్, నాగయ్య, సైదులు, లక్ష్మణ్, ధనమూర్తి, కృష్ణ, వీరబాబు, శివ, తిరుమలగిరి నాగేశ్వర్‌రావు, నాని తదితరులు ఉన్నారు.

గ్రామీణ రహదారులు అస్తవ్యస్తం

- పదేళ్లుగా మరమ్మతులు కరువు
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు, ప్రయాణికులు

నిడమనూరు: గ్రామీణ రహదారులు దెబ్బతిని ప్రయాణం నరకయాతనగా మారింది. ప్రధానంగా నిడమనూరు మండలంలోని ముకుందాపురం–రేగులగడ్డ రోడ్డు పలుచోట్ల గుంతలమయంగా మారింది. దీంతో మండల కేంద్రమైన నిడమనూరుకు, మిర్యాలగూడ పట్టణానికి వెళ్లడానికి తుమ్మడం, నారమ్మగూడెం, మార్తువారిగూడెం, రేగులగడ్డ గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నారమ్మగూడెం నుంచి మిర్యాలగూడలోని పలు ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థులను వాహనాల్లో తీసుకెళ్తుంటాయి. అయితే రోడ్డు బాగా లేకపోవడంతో పాఠశాలకు వెళ్లే సమయంలో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. అదేవిధంగా వివిధ అవసరాల నిమిత్తం మిర్యాలగూడ, నిడమనూరుకు వెళ్లేవారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు పలుచోట్ల బీటీ రోడ్డు గుంతలమయంగా మారింది. మరమ్మతులు లేకపోవడంతో వర్షాలకు గుంతలు గుర్తించక వాహనదారులు రోడ్డు ప్రమాదాల బారినపడుతున్నారు.

కోటమైసమ్మ ఆలయం వరకు..


తుమ్మడం శివారులో కంకర తేలిన రోడ్డు

నిడమనూరు మండలంలోని ప్రముఖ కోటమైసమ్మ ఆలయానికి ప్రతి మంగళవారం, గురువారం, ఆదివారం భక్తులు మొక్కులు చెల్లించుకునేందుకు, అమ్మవారి దర్శనం కోసం వందలాది మంది వస్తుంటారు. ముకుందాపురం రోడ్డు నుంచి ఆలయం వరకు రెండు కిలోమీటర్ల రోడ్డు ఇరుకుగా మారి, పలుచోట్ల గుంతలమయంగా మారింది. దీంతో వాహనదారులు, భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాహనదారులు పక్కనే ముదిమాణిక్యం మేజర్ కాల్వలో పడిన సందర్భాలు అనేకం. ముకుందాపురం రోడ్డు నుంచి ఆలయం వరకు డబుల్ లైన్ రోడ్డు మంజూరైనా, ప్రభుత్వం నుంచి నిధుల విడుదల కాలేదు. మండలంలో ఎంతో ప్రాధాన్యం ఉన్న ముకుందాపురం నుంచి రేగులగడ్డ, ఇండ్లకోటయ్యగూడెం రోడ్డుకు మరమ్మతులు చేయాలని పలువురు కోరుతున్నారు.


తుమ్మడం-నారమ్మగూడెం రోడ్డులో గుంతలమయమైన బీటీ రోడ్డు


నారమ్మగూడెంలో గుంతలమయమైన ప్రధాన రహదారి

జాతీయస్థాయిలో రాణించడం అభినందనీయం

- దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ: కరాటేలో జాతీయస్థాయిలో దేవరకొండ ప్రాంతానికి చెందిన విద్యార్థులు రాణించడం అభినందనీయమని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. దేవరకొండ ఆయుష్ కరాటే అకాడమీ ఆఫ్ ఇండియాకు చెందిన విద్యార్థులు పున్న శ్రీజన్, మాకం అఖిల్, తుటిక జయ, సాయి కార్తిక్ గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించినట్లు అకాడమీ మాస్టర్ చైతన్య తెలిపారు. మంగళవారం వారిని ఎమ్మెల్యే బాలునాయక్ తన నివాసం వద్ద అభినందించి మాట్లాడారు. విద్యార్థులు చదువుతోపాటు తాము ఎంచుకున్న రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కొర్ర రాసింగ్, కొర్ర రవి, కిన్నెర హరికృష్ణ, నాగరాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులను అభినందిస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్

నిందితులను శిక్షించాలి

నల్లగొండ టౌన్: ప్రేమ పేరుతో విద్యార్థినిని మోసం చేసి అత్యాచారం, హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని ఎస్ఎఫ్ఐ బాలికల రాష్ట్ర కోకన్వీనర్ కుంచం కావ్య, జిల్లా సహాయ కార్యదర్శి స్పందన ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థినులపై, మహిళలపై అత్యాచారాలు చేసి హత్యలు చేయడం దుర్మార్గం అన్నారు.

ఆంజనేయుడికి ప్రత్యేక పూజలు


ఆంజనేయుడికి పూజలు చేస్తున్న భక్తులు

నేరేడుచర్ల : పట్టణంలోని శ్రీవిజయదుర్గ ఆలయంలో గల ఆంజనేయుడికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు బృంధావనం శ్రీరామ నర్సింహతేజ పంచామృతాభిషేకాలు అనంతరం పుష్పాలంకరణ జరిపారు. పూజా కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొణతం సత్యనారాయణరెడ్డి, తాటికొండ సత్యనారాయణరెడ్డి, చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి, వెంకట్‌రెడ్డి, మాశెట్టి సైదయ్య, మోహన్, సుధాకర్‌రెడ్డి, నాగయ్య, భాను ప్రతాప్, వెంకట్‌రెడ్డి, కొణతం విజయలక్ష్మి, మాశెట్టి నాగలక్ష్మి, మాశెట్టి విశాలాక్షి, వనజరెడ్డి, అరుణ, పద్మ, సునిత తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు


అడవిదేవులపల్లి : వాల్మీకి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీడీఓ రమేష్ తదితరులు


దేవరకొండ : నివాళులర్పిస్తున్న మున్సిపల్ కమిషనర్ , సిబ్బంది

హాలియా : పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో మంగళవారం వాల్మీకి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి చిత్రపటానికి మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి : మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం వాల్మీకి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా సమాచార హక్కు చట్టం వారోత్సవాల్లో భాగంగా సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మాతంగి రమేష్, ఎస్ఐ శేఖర్, ఎంపీఓ మోసిన్ బిన్ అహ్మద్, ఎంఈఓ వరలక్ష్మి, పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

దేవరకొండ: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో వాల్మీకి మహర్షి జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి మహర్షి చిత్రపటానికి మున్సిపల్ కమిషనర్ వైసు దర్శన్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు రాజు, రాకేష్, సక్యనాయక్, నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రారంభంకాని కొనుగోళ్లు.. అన్నదాతల అవస్థలు


మాడుగులపల్లి : కొనుగోలు కేంద్రంలో రైతులు ఆరబోసిన ధాన్యం


వర్షం కురుస్తుండడంతో ధాన్యంపై పట్టాలు కప్పిన రైతులు

మాడుగులపల్లి : వానాకాలం సీజన్‌లో సాగు చేసిన వరి పంట కోతలు మొదలై సుమారు 15 రోజులు కావొస్తున్నా ఇప్పటి వరకు అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నాన్ ఆయకట్టులో ముందస్తుగా నాట్లు వేసిన వరి పంట చేతికి రావడంతో రైతులు కోతలు ప్రారంభించి కొనుగోలు కేంద్రాలకు తరలిస్తుండగా అధికారులు మాత్రం కేంద్రాలను ప్రారంభించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాలు కురుస్తుండడంతో కొనుగోలు కేంద్రంలో ఆరబోసిన ధాన్యం తడిసి పాడవుతుందని, కనీసం పట్టాలు అందించాలని అధికారులను కోరినా పట్టించుకోవడం లేదని దీంతో తాము పట్టాలను కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని రైతులు వాపోతున్నారు. ధాన్యం తీసుకొచ్చి 15రోజులు దాటినా ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాలను ఎందుకు ప్రారంభించడం లేదని పీఏసీఎస్ అధికారులను పొంతనలేని సమాధానం చెబుతున్నారని వాపోతున్నారు. ఆరుగాలం కష్టించి పండించిన ధాన్యాన్ని అమ్ముకోవడానికి తాము తీవ్ర అవస్థలు పడాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి కేంద్రాలను ప్రారంభించి రైతులను ఆదుకోవాలని కోరారు.

రిజర్వేషన్లను అడ్డుకోవడంపై బీసీల నిరసన

మిర్యాలగూడ టౌన్ : స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు కాకుండా రెడ్డి జాగృతి నాయకులు అడ్డుకునేందుకు ప్రయత్నించడాన్ని ఖండిస్తూ మంగళవారం మిర్యాలగూడ పట్టణంలోని సాగర్ రోడ్డులో మహాత్మా జ్యోతిరావ్‌పూలే విగ్రహం వద్ద బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నాయకులు కళ్లకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ మాట్లాడుతూ.. న్యాయమైన బీసీ రిజర్వేషన్ల వాటాను అడ్డుకోవడానికి రిజర్వేషన్ల వ్యతిరేక శక్తులు హైకోర్టు, సుప్రీం కోర్టులో పిటిషన్లు వేయడం విడ్డూరంగా ఉందన్నారు. 60 శాతం ఉన్న బీసీలకు కేవలం 42 శాతం మాత్రమే రిజర్వేషన్లు కల్పించడం జరిగిందని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల 42శాతం రిజర్వేషన్ల ఇవ్వాల్సిందేనని అన్నారు. 42 శాతం రిజర్వేషన్లను గవర్నర్ ఆమోదించాలని కోరారు. కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు నాగేశ్వర్‌రావు, యర్రబెల్లి దుర్గయ్య, దోనేటిశేఖర్, కుమ్మరికుంట్ల సుధాకర్, బంటు సైదులు, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, గంట రాంబాబు తదితరులు ఉన్నారు.


పూలే విగ్రహం వద్ద కళ్లకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేస్తున్న బీసీ సంఘాల నాయకులు

బీసీ సంక్షేమ సంఘం, బీసీ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో..

పట్టణంలోని సాగర్ రోడ్డులో గల మహాత్మాజ్యోతిరావ్‌పూలే విగ్రహం వద్ద బీసీ సంక్షేమ సంఘం, బీసీ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో బీసీలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు మాట్లాడారు. కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు బంటు కవిత, చెగొండి మురళి యాదవ్, దాసరాజు జయరాజ్, రాజ్‌కుమార్, సత్యప్రకాశ్, కిరణ్ తదితరులు ఉన్నారు.

సీజేఐపై దాడికి నిరసనగా విధుల బహిష్కరణ


దేవరకొండ : నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

దేవరకొండ: సీజేఐ జస్టిస్ గవాయ్‌పై న్యాయవాది రాకేశ్ కిశోర్ దాడికి యత్నించడాన్ని నిరసిస్తూ మంగళవారం దేవరకొండ కోర్టు న్యాయవాదులు తమ విధులు బహిష్కరించి కోర్టు బయట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉమామహేష్, సీనియర్ న్యాయవాది గాజుల ఆంజనేయులు మాట్లాడుతూ జస్టిస్ గవాయ్‌పై దాడి చేసేందుకు యత్నించిన న్యాయవాదిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో న్యాయవాదులు ఇంద్రవరప్రసాద్, మాడెం రాములు, వనం జగదీష్, ఇడెం రవి, శ్రీకాంత్, ఎర్ర కృష్ణ, పుష్పలత, జున్ను ఇద్దయ్య, సాయి ప్రసాద్, బొడ్డు ఆంజనేయులు, శంకర్, గణేశ్, లోహిత్‌రెడ్డి, రాజ్‌కుమార్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రధాన న్యాయమూర్తిపై దాడిని ఖండిస్తున్నాం

త్రిపురారం : సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై మతోన్మాద శక్తులు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని కుల వివక్ష పోరాట సమితి(కేవీపీఎస్) జిల్లా సహాయ కార్యదర్శి దైద శ్రీను అన్నారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై లాయర్ దాడిని ఖండిస్తూ మంగళవారం మండల కేంద్రంలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దైద శ్రీను మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ అధికారంలో వచ్చిన నాటి నుంచి దేశంలో మతం పేరుతో దాడులు పెరిగిపోయాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మేకల వెంకన్న, వంగూరి శ్రీను, మధు, వెంకటేశం పాల్గొన్నారు.

భారీ వర్షంతో రాకపోకలకు అంతరాయం


హాలియా : ఉధృతంగా ప్రవహిస్తున్న పేరూర్ సోమ సముద్రం చెరువు


నిడమనూరు : నిడమనూరు చెరువు కింద ఇళ్లలోకి చేరిన వరద

హాలియా : అనుముల మండలంలో గత సోమవారం రాత్రి భారీ వర్షం కురిసింది. దీంతో పలు గ్రామాల్లో చెరువులు, కుంటలు అలుగుపోస్తూ జలకళను సంతరించుకున్నాయి. ఎగువ నుంచి వచ్చిన వరదతో హాలియా వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. మండలంలోని పేరూర్ సోమ సముద్రం చెరువులోకి వరద నీరు చేరడంతో చెరువు అలుగుపోస్తోంది. దీంతో పేరూర్–హాలియా గ్రామాల మధ్య రహదారిపై రాకపోకలు నిలిచాయి. పేరూర్ సోమ సముద్రం చెరువు నీళ్లు ఉధృతంగా ప్రవహిస్తున్న కారణంగా రాకపోకలు స్తంభించి పేరూర్, పుల్లారెడ్డిగూడెం, వీర్లగడ్డతండా, ఆంజనేయ తండా గ్రామాలకు చెందిన ప్రజలు తిరుమలగిరి (సాగర్) మండల కేంద్రం గుండా హాలియాకు తమ ప్రయాణాలను కొనసాగించారు. అదే విధంగా రామడుగు, యాచారం, మారేపల్లి, కాశీవారి గూడెం, తిమ్మాపురం గ్రామాల మధ్య వరద నీటి ప్రవాహంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

భారీ వర్షం.. ఇళ్లలోకి వరద

నిడమనూరు : మండలంలో సోమవారం రాత్రి నుంచి కురిసిన వర్షానికి పలువురి ఇళ్లలోకి నీరు చేరింది. మంగళవారం ఉదయం వరకు 8.4 సెంటీమీటర్ల వర్షం కురిసింది. నిడమనూరు చెరువు దిగువన పలు ఇళ్లలోకి వరద చేరి స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తహసీల్దార్ జంగాల కృష్ణయ్య చెరువు అలుగు ప్రాంతాన్ని పరిశీలించి, సహాయక చర్యలకు ఆదేశాలిచ్చారు. నీటి పారుదల శాఖ అధికారులతో మాట్లాడి చెరువు తూములు తెరిపించారు. నీటి పారుదల శాఖ ఏఈ ప్రవీణ్ చెరువు వరద ప్రవాహన్ని పరిశీలించారు. నిడమనూరు–బంకాపురం రోడ్డులోని లోలెవల్ కల్వర్టు వద్ద రాకపోకలు నిలిపివేశారు. నిర్మాణంలో ఉన్న ఊట్కూరు బ్రిడ్జి వద్ద డైవర్షన్ రోడ్డు బ్రిడ్జి వరద ప్రవాహానికి కొట్టుకుపోయింది. దీంతో నందికొండవారిగూడెం, ముప్పారం నుంచి ఊట్కూరుకు రాకపోకలు నిలిచిపోయాయి. తుమ్మడం చిన్న,పెద్ద చెరువులు అలుగుపోస్తున్నాయి.


నిడమనూరు : అలుగుపోస్తున్న నిడమనూరు చెరువు

పొంగుతున్న వాగులు, చెరువులు


పెద్దవూర కత్వ పైనుంచి పారుతున్న పెద్దవాగు


పెద్దవూర : పోతునూరు-పులిచర్ల రోడ్డులో కల్వర్టు పైనుంచి పారుతున్న వరద

పెద్దవూర : గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని వాగులు, చెరువులు, కుంటలు నిండి పొంగి పొర్లుతున్నాయి. మండలం నుంచి వెళ్లే పెద్దవాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. మండలంలోని బట్టుగూడెం వద్ద గుర్రంపోడు–ముసలమ్మచెట్టు ప్రధాన రహదారిపై, పెద్దవూర వద్ద గర్నెకుంట–పెద్దవూర రోడ్డుపై వంతెనల పైనుంచి వరద ప్రవహిస్తోంది. మండలంలోని పెద్దవూర, పోతునూరు, సంగారం, నాయినివానికుంట, చింతపల్లి, శిర్సనగండ్ల, వెల్మగూడెం తదితర గ్రామాలలోని చెరువులు నిండి అలుగులు పోస్తున్నాయి. మండలంలోని పర్వేదుల–పెద్దవూర రహదారిపై, పోతునూరు–పులిచర్ల రహదారిపై ఉన్న కల్వర్టుల పైనుంచి వరదనీరు పొంగిపొర్లుతోంది. మండల కేంద్రం సమీపంలో కత్వా పైనుంచి పెద్దవాగు జలాలు ఎత్తిపోస్తుండటంతో పరిసర గ్రామాల ప్రజలు ఆసక్తిగా తిలకించి అందాలను తమ సెల్‌ఫోన్‌లలో బంధించుకున్నారు.


పెద్దవూర : బట్టుగూడెం వద్ద వంతెనను తాకుతూ ప్రవహిస్తున్న పెద్దవాగు


పెద్దవూరలో ఇళ్లను ఆనుకుని కల్వర్టుపై నుంచి వెళ్తున్న చిన్నవాగు

మంచి ఆహార అలవాట్లతో ఆరోగ్యం

నేరేడుచర్ల : మంచి ఆహార అలవాట్లను అలవరుచుకుంటేనే ఆరోగ్యం మన చేతుల్లో ఉంటుందని, అనారోగ్యాన్ని కలిగించే ఆహారానికి దూరంగా ఉండాలని ఇంపాక్ట్ క్లబ్ నేరేడుచర్ల హరివిల్లు శాఖ నారి సెల్ డైరెక్టర్ వీరవల్లి శ్రీలత అన్నారు. మంగళవారం నేరేడుచర్లలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా వర్కర్లకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మాదక ద్రవ్యాల వినియోగంపై కలిగే నష్టాలను వివరించారు. కోరికలను నియంత్రించుకుంటే మానసిక ప్రశాంతత, శారీరక ఆరోగ్యం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో ట్రైనర్ కొత్త లక్ష్మణ్, వైద్యాధికారిని పున్నా నాగిని, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సల్వాది శ్రీనివాస్, హెల్త్ సూపర్‌వైజర్ ధనమ్మ, దైద వెంకటేశ్వర్లు, హెల్త్ అసిస్టెంట్ జీఎం నరసయ్య, విద్యా రచన అంజలి, ఆశా వర్కర్లు తదితరులు ఉన్నారు.